రైలు ప్రమాదంలో 13 మంది మృత్యువాత

- 54 మందికి గాయాలు
- మృతులలో ఇద్దరిని గుర్తించలేని పరిస్థితి
- ప్రమాద స్థలిలో కొనసాగుతున్న సహాయక చర్యలు

విశాలాంధ్ర-విజయనగరం/జామి: విజయనగరం జిల్లాలోని అలమండ-కంటకాపల్లి రైల్వే లైన్ మధ్యలోఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో మృతులు సంఖ్య 13గా నిర్ధారించారు. కంటకాపల్లి రైలు ప్రమాదంలో 13మంది మృత్యువాత పడగా 54మంది క్షతగాత్రులయ్యారు. మృతుల వివరాలిలా ఉన్నాయి. గుర్తించినవి :- 11 కాగా, గుర్తించనివి 2 ఉన్నాయి. మృత్యువాతపడిన వారిలో 1.కంచుబారికి రవి, గొద్దుకొమ్ము గ్రామం, జామి మండలం... 2.కరణం. అప్పల నాయుడు కాపు సంఘం గ్రామం , గరివిడి, 3.చల్లా సతీష్ విజయనగరం, 4.గిడిజాల. లక్ష్మి ఎన్ పి ఆర్ పురం గ్రామం , జి. సిగడం మండలం, 5.ఎం.శ్రీనివాసరావు, పలాస పాసెంజర్ గార్డ్, 6. ఎస్ ఎం ఎస్ రావు లోకో పైలట్, 7.చింతల. కృష్ణం నాయుడు సెక్షన్ గ్యాంగ్ మ్యాన్ కొత్తవలస, 8. పిల్లా. నాగరాజు కాపు సంఘం గ్రామం గరివిడి మండలం, 9.టెంకల సుగుణమ్మ మెట్టవలస జి సిగడాం మండలం, 10.రెడ్డి సీతం నాయుడు రెడ్డిపేట,చీపురుపల్లి మండలం, 11మజ్జి రాము గదబవలస,గరివిడి మండలం వీరు కాగా గుర్తించని మృతదేహాలు రెండు ఉన్నాయి. రాత్రినుంచి రైల్వే శాఖ ప్రమాదంలో బాధితులకు అటు అధికారులు, ఇటు రైల్వే, రెవెన్యూ, పోలీస్, ఇతర సహాయ సిబ్బంది తమ సేవలను అందించారు. తెల్లవారే సమయానికి పూర్తిగా ధ్వంసమైన బోగీని తొలగించడంతో పాటు అందులో ముందుగా ఊహించిన విధంగా మృతులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రాత్రంగా సహాయక చర్యల ద్వారా 12 మృతదేహాలను బైటకు తీసారు. అలాగే 54కిపైగా గాయ పడిన వారిని వివిధ ఆసుపత్రులకు తరలించారు. ఈనేపధ్యంలో మరో ఇద్దరు చికిత్స పొందుతూ మరణించారు. దీంతో మరణించిన వారి సంఖ్య 13కు చేరింది. మరోవైపు రైల్వే జిఎం మనోజ్‌శర్మ, డిఆర్ఎంసౌరబ్ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో అధికారులు తమ సిబ్బంది తోపాటు తొలగింపు, పట్టాల పునరుద్దరణ పనుల్లో నిమగ్నమయ్యారు. ఎన్‌డిఆర్ఎఫ్,తోపాటు పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, రెడ్‌క్రాస్ సొసైటీలు తమ సేవలను అందించడం జరిగింది.

సిగ్నల్ వ్యవస్థలో లోపమే కారణమా..!

రైలు ప్రమాదంకు ప్రధానంగా సిగ్నల్ వ్యవస్థలో లోపమే కారణంగా తెలుస్తోంది. విశాఖనుంచి పలాస వెళుతున్న పాసెంజర్ రైలు సిగ్నల్ కారణంగానే సంఘటనా స్థలం వద్ద ఆగినట్లుగా చెబుతున్నారు. అయితే అదే సమయంలో విశాఖనుంచి రాయగడ వెళ్ళాల్సిన పాసెంజర్ రైలును నియంత్రించే సిగ్నల్ వ్యవస్థ పనిచేయకపోవడంతో నేరుగా రాయగడ రైలు వేగంగా వచ్చి పలాస రైలును వెనుకనుంచి ఢీకొట్టిందని సంఘటనా స్థలంలో పరిస్థితిలు చెబుతున్నాయి. ఈప్రమాదంలో రాయగడ రైలు పైలెట్, లోకో పైలెట్ ఇద్దరూ మరణించగా, పలాస రైలుకు చెందిన గార్డు మరణించాడు. అలాగే ఈప్రమాదంలో దాదాపు 5బోగీలకు వరకు పట్టాలు తప్పి పక్కకు వెళ్ళిపోగా, రెండు మాత్రం పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో మృతులు సంఖ్య భారీగా ఉంటుందని అందరూ ఊహించారు.

పోలీస్, రెవెన్యూ సేవలు మరువలేనివి

రైలు ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం వేగంగా స్పందించి తమ సేవలను అందించారు. జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ సిబ్బందిని అలెర్ట్ చేసి బాధితులకు సహాయ పడాలని భారీ సంఖ్యలో సిబ్బందిని పంపించారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డిఓ సూర్యకళ, స్థానిక తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్‌లు తమ సిబ్బందితో రాత్రినుంచి అలుపెరగక సేవలు అందిస్తున్నారు.

ఏపీ రైతు సంఘం విజయనగరం జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా నారు జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా దేగల అప్పలరాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సీపీఐ అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభ అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక ఎస్.కోట పట్టణంలోని సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులుగా నారు జనార్దన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేగల అప్పలరాజు, సహాయ కార్యదర్శిగా పెదిరెడ్ల సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడుగా బాదిరెడ్డి రమణ, కోశాధికారిగా కొటాన సూర్యం, సభ్యులుగా నానిగిరి స్వామినాయుడు, గొర్లె వెంకటరమణ, మెంటి సన్యాసమ్మ, పినిశెట్టి కోటి, మోపాడ అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు. పోలవరం కాలువ, జాతీయ రహదారి కోసం భూసేకరణ విషయంలో రైతులందరితో సమష్టిగా పోరాటం చేపడతామని హెచ్చరించారు.

ఎన్నికైన రైతు సంఘం జిల్లా కమిటీతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ తదితరులు

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ని ప్రజల్లోకి తీసుకువెళ్లండి

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: నవంబర్ 1 నుండి డిసెంబర్ 15 వరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేయడానికి కృషి చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబినాయన పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గెలిపించడానికి ప్రతి కార్యకర్త నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.సోమవారం పట్టణం రాజా ప్యాలెస్లో టిడిపి పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబినాయన అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే తెంటు.లక్ష్మునాయుడు బొబ్బిలి నియోజకవర్గ పరిశీలకులు వజ్జ.బాబురావు ముఖ్య అతిథులుగా పాల్గొని విజయనగరం జిల్లాలో రైలు ప్రమాదంలో మృతి చెందిన మృతులకు సంతాపం వ్యక్తం చేస్తూ 2 నిముషాల మౌనం పాటించారు. అనంతరం ఓటర్ వెరిఫికేషన్,కుటుంబ సాధికార సారథుల నియామకం,టెలిగ్రామ్ బాట్ గురించి క్షుణ్ణంగా నాయకులకు,కార్యకర్తలకు ఏ విధంగా పనిచేయాలో దిశానిర్దేశం చేశారు. .తదుపరి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం ఈ నవంబరు 1 నుండి డిసెంబరు 15వ తారీఖు వరకు 45 రోజులు పాటు జిల్లాల్లో వెళ్లి బాబు ఇచ్చే భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని ప్రతి కుటుంబానికి తెలిసే విధంగా కార్యాచరణ రూపొందించాలని అందరికీ క్షుణ్ణంగా వివరించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, చింతల.రామకృష్ణ , రౌతు.రామమూర్తి,శరత్ బాబు, నర్సుపల్లి.వెంకట నాయుడు,తెంటు.రవిబాబు ,కరణం.విజయభాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నగదు అందజేత

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో చీపురుపల్లి మండలం లో రెడ్డి పేట గ్రామానికి చెందిన రెడ్డి సీతంనాయుడు చనిపోయారు. విజయనగరం మహారాజా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూమ్ వద్ద సెంట్రల్ గవర్నమెంట్ రైల్వే వారు చనిపోయిన వ్యక్తి భార్య రెడ్డి సూర్యుడుకు రూ. 50వేల నగదు 9.50 (తొమ్మిది లక్షల యాభైయి వేల రూపాయల చెక్ ను అందజేశారు. చీపురుపల్లి ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాస నాయుడు స్థానిక వైసీపీ నాయకులు కర్లప్ప అది, ప్రభాత్ కుమార్ చే బాధితురాలికి అందజేశారు. వీటితో పాటు ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన రూ.10 లక్షలచెక్కును సియమ్ చేతులమీదుగా బాధితులకు అందజేశారు.

కార్టూన్ పోటీలో విజేత ప్రేమ మాష్టారుకు బహుమతి



విశాలాంధ్ర - వేపాడ: రాష్ట్రంలోని నెల్లూరు పట్టణంలో విశాలాక్షి సాహిత్య మాసపత్రిక వారు నిర్వహించిన కార్టూన్ పోటీల్లో వేపాడ మండలానికి చెందిన పూర్వపు ఉపాధ్యా యులు (ప్రేమ రామచంద్రరావు) మాష్టారు బహుమతి సాధించారు. నెల్లూరులోని టౌన్ హాలులో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో పట్టణ పెద్దలు అమరావతి కృష్ణారెడ్డి, కోసూరు రత్నం, ఈతకోటి సుబ్బారావు తదితరుల చేతుల మీదుగా బహుమతిని అందుకున్నట్లు ప్రేమ మాష్టారు చెప్పారు. బహుమతితో పాటు ప్రశంసా పత్రం, సన్మాన సత్కారం మాష్టారికి లభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

వంట పాత్రలు, స్పోర్ట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-భోగాపురం: ఎంపిపి అనుపోరెడ్డి ఆధ్వర్యంలో రావాడ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట పాత్రలను సోమవారం పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రతీ పాఠశాలకు మధ్యాహ్న భోజన వంట పాత్రలను అందిస్తుంది అన్నారు. అలాగే ఆడుదాం ఆంధ్రా పథకంలో భాగంగా విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం ఆట వస్తువుల కిట్లను కూడా అందిస్తున్నది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలల ముఖచిత్రం మారిందని మన ఎన్నికలు లేకపోయినా పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు జగనన్న పెద్ద పీట వేశారన్నారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను కూడా రాణించాలని ఆదుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపిటీసీ అప్పలనాయుడు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు , మండల విద్య శాఖ అధికారులు రమణమూర్తి,చంద్రమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మృతి చెందిన రవి కుటుంబసభ్యులను కోళ్ల దంపతుల పరామర్శ

విశాలాంధ్ర-జామి: కంటకాపల్లి - అలమండ దగ్గర గత రాత్రి జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మండలంలోని గొడుకొమ్ము గ్రామానికి చెందిన కంచుబారికి రవి మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం ఆయన నివాసానికి శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ , మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ స్వయంగా వెళ్లి వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన వెంటనే తగిన పరిహారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటరీ వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జు రావు, మాజీ జడ్పీటీసీ కోళ్ల శ్రీను, విశాఖ టీడీపీ పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి విర్రోతు శివాజీ, రాష్ట్ర బిటిడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చీపురుపల్లి సాగర్ కళ్యాణ్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్యాన విజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలి

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రైల్వే ప్రమాద మృతులకు కుటుంబాలకు రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను పరామర్శించారు. ప్రమాద బాధితులు తో వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం పై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైల్వే ప్రమాదం చాలా బాధాకరమన్నారు. క్షత గాత్రులలో ఇద్దరికే తీవ్రమైన దెబ్బలు, మెదడుకు తగిలాయన్నారు. ఎక్కడ చేతులు గానీ ఏమైంది అనేది ఇంత వరకు చెప్పలేదని బాధితులు తెలిపారన్నారు. మరో మగ్గురికి చేతులు,కాళ్ళు విరిగి ఉన్నారన్నారు . వైద్యం బాగానే అందుతుందని బాధితులు తెలిపారన్నారు .బాధితుల్లో కర్నాటకకు చెందిన బాలిక ప్రమాదానికి గురైంది.ఆమె అన్నయ్య కూడా ప్రమాదానికి గురై ఎక్కడ ఉన్నాడో,ఎలా ఉన్నాడో తెలియని పరిస్థితుల్లో ఆందోళనలో ఉన్నారన్నారు. వెంటనే పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఒదార్చు కలిగించాలని ఆయన అధికార వ్యవస్థను కోరారు. సిగ్నల్ వ్యవస్థ సరిగ్గా లేక పోవడం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలుస్తుందని అన్నారు. కేంద్రం నిర్లక్ష్యం, రైల్వే వ్యవస్థ నిర్లక్ష్యం కారణ ంగానే రైల్వే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. బాలసూర్ లో సిగ్నల్ వ్యవస్థ సరిగ్గా లేక ప్రమాదం జరిగిందని ,దీని కోసం కమిటీ వేశారు, ఇటువంటి ప్రమా దాలు జరగకుండా చూస్తామన్నారు. ఆ మాట ఆ రోజుకి పరిమితం అయ్యిందని అన్నారు. కేంద్రం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియో ను 50 లక్షలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదే విధంగా గాయపడిన వారికి 25 లక్షలు ఇవ్వాలన్నారు. విశాఖ రైల్వేజోన్ ఉంటే మరింత న్యాయం జరిగి ఉండేదన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని విధాలా ఆదుకోవాలని నష్ట పరిహారం పెంచాలని డిమాండ్ చేశారు.అదే విధంగా కేంద్రంతో ఉన్న చెలిమి కారణంగా రైల్వే జోన్ కోసం, నష్ట పరిహారం పెంచే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోరారు.

రైల్వే శాఖ నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విజయనగరం టౌన్: రైల్వే శాఖ నిర్లక్ష్యం వల్లే ఇటువంటి ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు సోమవారం రైల్వే ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ తో కలిసి పరామర్శించారు వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైల్వే శాఖ సిగ్నలింగ్ వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందుతుందని దీనివల్లే ఇటీవల కాలంలో రైల్వే ప్రమాదాల సంఖ్య పెరిగిందన్నారు. వరుసగా రైల్వే ప్రమాద ఘటనలు పెరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటిని నివారించడానికి చర్యలు చేపట్టడం లేదన్నారు. మరణించిన కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలన్నారు. ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే రానున్న కాలంలో ప్రజలు ప్రజలంతా రైల్వే ప్రయాణాలకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సిగ్నలింగ్ వ్యవస్థ పై దృష్టి సారించాలన్నారు.

మహారాణీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, బొబ్బిలి
O.S 3/2017
పిటీషన్
యడ్ల రాములు ... వాదులు
మరియు
ముంగి శకుంతల((died).. మరియు వగైరాలు ...ప్రతివాదులు
టు :
D5 ముంగి రామ బసిరి, D/o లేటు సింహాచలం, వయస్సు 38 సం||లు R/o అగురు వీధి, రామభద్రపురం గ్రామం, మరియు మండలం విజయనగరం జిల్లా.
D6 ముంగి లావణ్య, D/o లేటు సింహాచలం, వయస్సు 38 సం||లు R/o అగురు వీధి, రామభద్రపురం గ్రామం, మరియు మండలం విజయనగరం జిల్లా.
పై నెంబరు గల కోర్టు యందు వాది వారు సదరు దావా ... శ్రీ కోర్టు వారు ఆదేశించినారు. ... 1-11-2023న ... నోటీసు ... 1-11-2023 ఉదయం 10:30 గంటలకు ... హియరింగ్ తేదీ: తేది. 1-11-2023
కె. రవిబాబు
అడ్వకేట్,
విజయనగరం
సెల్ : 9440343921

స్పందన సమస్యలను తక్షణ పరిష్కారం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయనతో పాటు జాయింటు కలెక్టరు ఆర్. గోవిం దరావు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, జిల్లారెవెన్యూ అధికారి జి.కేశవనాయుడు కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యల గురించి సంబంధిత జిల్లా, మండల అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. అర్జీలపై సకాలంలో స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. పాలకొండ మండలం కొమటిపేటకు చెందిన చల్లా నాగభూషణరావుకు జాయింట కలెక్టరు ఆర్. గోవిందరావు వినికిడియంత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 156 అర్జీలు అందజేసారని కలెక్టర్ కార్యా లయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.జగన్నాథరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాద సత్యనారాయణ,జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్యాన్నారాయణ,తదితర అధికారులు పాల్గొన్నారు.

సమస్యకు తక్షణ పరిష్కారం ...

విశాలాంధ్ర- పార్వతీపురం టౌన్: జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుంది. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నేరుగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.పార్వతీపురం పట్టణం బెలగాం వీధికి చెందిన ఓలేటి గౌరి కొమరాద మండలం దేవునిగుంప గ్రామంలో గల 1.74 ఎకరాల భూమి 1బి ఆధార్ లింక్ చేయమని కొరుతూ మూడు నెలలుగా సచివాలయం, మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాని, ఆధార్ లింక్ కాకపోవడం వలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పొందలేక పోతున్నానని కలెక్టర్ కు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తెలుపగా, జిల్లా కలెక్టర్ వెంటనే రెవిన్యూ అధికారులతో మాట్లాడి ఆధార్ లింక్ చేయించారు. అనేక రోజులుగా తిరుగుతున్నా కాని సమస్యకు నిముషాలలో పరిష్కారం లభించడంతో ఓలేటి గౌరి సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్కు, జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన స్పందనకు వినతుల వెల్లువ

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో సోమవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కల్పనకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన టువంటి గిరిజన స్పందన కార్యక్రమంలో ఆదివాసీలు వారి సమస్యలపై వినతులు సమర్పించారు. నవర స్వామి కళ్యయ్య గూడ రహదారి మంజూరు చేయాలని, నవర బంగారమ్మ పెద్దగుడ సామాజిక భవనం మంజూరు కొరకు వినతి పత్రం అందించారు, నవర రామారావు దుక్కిగుడ, ఐటిడిఏ వారి పాలకొండలో ఏర్పాటుచేసే పెట్రోల్ బంకులో ఉద్యోగం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు, సవర బాలరాజు వజ్జాయిగూడ కిరాణా షాప్ మంజూరు చేయాలని కోరారు, బిడ్డిక భారతి మామ గూడ రైతు భరోసా అందే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు, ఎం కావ్య చింతమనుకూలు ఆధార్ కార్డు లో సమస్యనుపరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ రోష్ని రెడ్డి, ఈ ఈ సింహాచలం, గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ మంగవేణి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రంగులక్ష్మీ, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం/పార్వతీపురం టౌన్: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అలమండ రైల్వే ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను సోమవారం పార్వతీపురం శాసనసభ్యులు అలజంగి జోగారావు పరామర్శ చేశారు. ఆసుపత్రి హెచ్.ఓ.డి రమణకుమారితో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల గూర్చి అడిగి తెలుసుకున్నారు.వారికీ అందుతున్న వైద్య సేవలు సౌకర్యాలపై ఆరా తీసి అవసరమైతే మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. పార్వతీపురం నియోజకవర్గం నుంచి ముగ్గురు గాయపడగా అందులో బలిజిపేట మండలం, పనుకువలస గ్రామానికి చెందిన మర్రాపు సూర్యనారాయణ,పార్వతీపురం గ్రామానికి చెందిన సూరపర్రాజు, నానాజీ లను ఎమ్మెల్యే జోగారావు పరామర్శించి వారికి కావలసిన సౌకర్యాలు పూర్తిగా నయమయ్యేంతవరకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కావున ధైర్యంగా ఉండాలని సూచించారు. తెలుపుతూ వారికి ఎమ్మెల్యే ధైర్యం కల్పించడం జరిగింది.

క్షతగాత్రులను పరామర్శించిన టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి

విశాలాంధ్ర-సీతానగరం : కంటకాపల్లి వద్ద జరిగిన రైల్వే ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను సోమవారం పార్వతీపురం టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర ఆసుపత్రికి వెళ్లి పరామర్శ చేశారు. చికిత్స పొందుతున్న క్షతగాత్రుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. వారికీ అందుతున్న వైద్య సౌకర్యాలపై ఆరా తీసి అవసరమైతే మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. బలిజిపేట మండలం పనుకువలస గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మర్రాపు సూర్యనారాయణను, పార్వతీపురం ప్రాంతానికి చెందిన సూరపర్రాజుని పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పారు.

మన్యం జిల్లాలో మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

కలెక్టర్ కు ఆదివాసీ సంఘాలు వినతి



విశాలాంధ్ర-పార్వతీపురం: కురుపాం నియోజకవర్గంలో అధికంగా వర్షాధార భూములే ఉన్నాయని అయితే ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడంతో వేసిన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా ఎండిపోయాయని, వీటిపై అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోయారని ఎండిపోయిన పంటలను పరిశీలించి వారికి నష్టపరిహారం అందించాలని ఆ మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఆదివాసీ గిరిజనాభ్యుదయ సంఘం, గిరిజన సమాఖ్య సంఘ తరుపున కలెక్టర్ కు కోరారు.

సువర్ణముఖినదిపై మరోవంతెన నిర్మాణానికి అనుమతులు మంజూరు : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్రపరిధిలో రోడ్లు, వంతెనలు, భవనాలు తదితర202 పనుల నిర్మాణాలు 784.23కోట్ల రూపాయల పరిపాలనపరమైన అనుమ తులు కేటాయిస్తూ పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ స్పెషల్ సెక్రటరీ బి. రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఆయన సోమవారం విలేఖరులతో ఫోన్లో మాట్లాడుతూ ఈఅనుమతులలో పార్వతీపురం నియోజకవర్గానికి సంబంధించి అనుమతులను ప్రభుత్వం మంజూరుచేసినట్లు ఆయనచెప్పారు. సీతానగరం మండలంలోని సువర్ణముఖి నదిపై బూర్జ వినఅంకలం మధ్యలో అరకిలోమీటర్ పొడవున వంతెననిర్మాణానికోసం తొమ్మిది కోట్లరూపాయలు మంజూరు జరిగినట్లు చెప్పారు. దీంతోపాటు పార్వతీపురం మండలంలోని వెలగవలస రోడ్డు నుండి దోకిశిలకు (వయాములగ, తెలగామయ్యిడువలస) 5.175కి మీటర్ల పొడవురోడ్డుకు రూ. 2.85కోట్లు మంజూరు చేసినట్లు ఆయనచెప్పారు. ఈరెండుపనులు మంజూరుచేయించడంలో ఎమ్మెల్యే చేసిన కృషికి రెండు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తంచేశారు.

జెఎంఎస్ కు విశేష స్పందన

విశాలాంధ్ర-బెలగాం : జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కు విశేష స్పందన వస్తోందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు అన్నారు. వీరఘట్టం మండలం కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన జెఎఎస్ వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తనిఖీ చేశారు. శిబిరంలో ఏర్పాటు చేసిన అన్ని కౌంటర్లను, ప్రత్యేక వైద్యుల కౌంటర్లను పరిశీలించారు. వైద్యులు, వైద్య సిబ్బందితో మాట్లాడి శిబిరంలో అందించాల్సిన వైద్య సేవలను వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ను సందర్శించి శిబిరానికి వచ్చే ప్రజలకు ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార ప్రయోజనాలు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జెఎఎస్ వైద్య శిబిరాలు చక్కగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో దీనిని ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. వైద్య నిపుణులు గ్రామాల్లోకి వచ్చి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యం పట్ల శ్రద్ద వహించి దీనిని రూపకల్పన చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో నవంబరు 10వ తేదీ వరకు జెఎఎస్ వైద్య శిబిరాలు జరుగుతాయని చెప్పారు. మొత్తం 84 మంది స్పెషలిస్ట్ వైద్యులు జిల్లాలో పాల్గొంటున్నారని వివరించారు. ఇందులో కెజిహెచ్ వైద్యులతో పాటు వివిధ కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు భాగస్వాములై సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో 1.21 లక్షల మంది వైద్య శిబిరాలలో వైద్య సేవలు పొందారని చెప్పారు.

త్వరలో ప్రభుత్వ పత్తి కొనుగోలు కేంద్రాలు

వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట: త్వరలోనే పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభమవుతాయని దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశాలను జిల్లా వ్యవసాయ అధికారి కే రాబర్ట్పాల్ తెలియజేశారని అన్నారు. పొడవు పింజ పత్తి 7020 రూపాయలు పొట్టి పింజ పత్తి 6620 కు ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోలు చేపడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో 2660 ఎకరాల పత్తి పంట వేశారని గత నెల రోజులుగా వర్షాలు లేకపోవడం వల్ల పత్తి కూడా నష్టాలతో కూడి ఉందని కాబట్టి గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ రైతులకు తెలియజేయాలని అలాగే కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చే రైతులు ఇ క్రాప్ నమోదు చేసి ఉండాలని పొలం పేరుతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎం యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. పత్తి పంట కొనుగోలు సిద్ధంగా ఉన్న రైతులు గ్రామంలో రైతులు అందరికీ తెలియజేయాలని కోరారు .పత్తి పంట కొనుగోలు సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా జరుగుతుందని రైతులు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకుని సిద్ధంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పుట్టూరులో నందెన్నను దర్శించుకున్న టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి

విశాలాంధ్ర -పార్వతీపురం: గౌరీపౌర్ణమి (నందెన్న పండుగ) సందర్భంగా పుట్టూరు గ్రామంలో జరుగుతున్న మహెూత్సవంలో భాగంగా నందన్నను పార్వతీపురం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బోనెల విజయ చంద్ర సోమవారం విచ్చేసి పూజలు నిర్వహించారు. తమ గ్రామానికి విచ్చేసిన ఇంచార్జి విజయ్ చంద్రను, పార్వతీ పురం మండల నూతన అధ్యక్షులు బోను చంద్రమౌళి, ప్రధానకార్యదర్శి జి.చంద్రమౌళిలను పూలమాలలు వేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

3400 లీటర్ల నాటు సారా ధ్వంసం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మన్యం జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత రెండు నెలల కాలంలో పట్టుబడిన 62 సారా కేసుల్లో సీజ్ చేసిన 3400 లీటర్ల నాటుసారాను నవిరి కాలనీ సమీపంలో పాత తోటపల్లి రోడ్డులో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ బి. ఈశ్వరరావు ఆధ్వర్యంలో మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేయడం జరిగిందని స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఎల్ ఉపేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఈఏఎస్ సర్వేపై ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్ర స్థాయిలో ఎన్ఈఏఎస్ సర్వేపై ఉపాధ్యాయులకు జరుగుతున్న రాష్ట్రం ఎడ్యుకేషనల్ అచ్చివ్మెంట్ సర్వేకోసం గుమ్మాలక్ష్మిపురం మండలంలోని 22పాఠశాలలలో 3, 6, 9 తరగతుల విద్యార్థులకు ఈ సర్వే నిర్వహించబడుతుంది.. ఇందుకు ఫీల్డ్ ఇన్విస్టిగేటర్స్ గా డిగ్రీ విద్యార్థులు ఉంటారని, మండల విద్య శాఖధికారి బి చంద్రశేఖర్ తెలియజేసారు. నోడల్ టీమ్ గా ఎంఈఓ 2 బి జనార్ధన్ నాయుడు, ప్రతానోపాధ్యాయులు బి భీముడు, టి రవిబాబు, బి సింహాచలం, రామకృష్ణ, తేజకిరణ్ వ్యవహరిస్తారని తెలియజేసారు.. సర్వే నిర్వహించే విధానం ప్రతానోపాధ్యాయుల బాధ్యతలు, యాక్టీవ్ టీచర్స్ బాధ్యతలు, అబ్సర్వర్స్ విధివిధానాలు తెలియపరిచారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు ఎంఈఓ ఔదర్యానికి మెచ్చి దుస్సాలువతో సన్మానిచ్చారు.

ఐటీ క్విజ్ కు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి

అభినందించిన ప్రిన్సిపల్ ఈశ్వరరావు

విశాలాంధ్ర-వేపాడ: టిసిఎస్ కంపెనీ ప్రతి ఏటా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జాతీయ గ్రామీణ ఐటి ఆన్లైన్ క్విజ్ పోటీలకు వేపాటి శివారు బక్కు నాయుడు పేటలో గల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి నిరుజోగి సాయి జితేందర్ నాయుడు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. టిసిఎస్ కంపెనీ వారు ఈనెల 4వ తేదీన, అలాగే 7వ తేదీన ఆన్లైన్లో క్విజ్ పోటీలు నిర్వహించగా రాష్ట్రంలో 26 జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొనగా అందులో ఆరుగురు విద్యార్థులు ఎంపికవ్వగా వారిలో వేపాడ బక్కునాయుడు పేట ఆదర్శ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి నిరుద్యోగి జితేంద్ర నాయుడు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. అలాగే ఈ క్విజ్ పోటీకి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం ఉండడం అభినందించదగ్గ విషయం అన్నారు. అలాగే నవంబర్ 1న రీజనల్ స్థాయి ఆన్లైన్ క్విజ్ పోటీకి మన రాష్ట్రం నుండి జితేంద్ర నాయుడు పాల్గొంటారని తెలిపారు. జితేంద్ర నాయుడుని పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

ముఖ్యమంత్రి జగన్నను కలిసిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: గత రాత్రి అలమండ వద్ద జరిగిన రైల్వే దుర్ఘటన లో గాయపడి జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రు లను పరామర్శించడానికి విజయనగరం విచ్చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహ నరెడ్డిని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. అనంతరం మంత్రి బొత్స, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలతో కలిసి సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు.

దివ్యాంగులకు సేవలందించి సేవాదళ్ పోలీసులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి తొలేళ్ళు పండుగ రోజైన అక్టోబరు 30న భక్తులకు సేవాదళ్ పోలీసులు విశేషమైన సేలందించారు. శ్రీ పైడిమాంబను దర్శిం చేందుకు విచ్చేసిన వృద్ధులు, గర్భిణిలు, దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన సహాయ, సహకారాలను మహిళా పోలీసు స్టేషను ఎస్ఐ పి.శ్యామలాదేవి ఆధ్వర్యంలో సేవాదళ్ పోలీసు సేలందించారు. నడవలేని దివ్యాంగులను తమ భుజాలపై దర్శనంకు తీసుకొని వెళ్ళి, దర్శనం అయ్యేవిధంగా చర్యలు చేపట్టడం తో దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణిల నుండి ప్రశంసలు లభించాయి. సేవాదళ్ పోలీసులు సేవలందించేందుకు వీల్ చైర్స్ను కూడా అందుబాటులో ఉంచారు.

నవంబరు 10లోగా పది పరీక్షల ఫీజులు చెల్లించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: పదవతరగతి రెగ్యులర్ మరియు ప్రైవేటు విద్యార్థులు పరీక్ష ఫీజులను నవంబరు 10తేదీలోగా చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్ తెలిపారు. రూ.50/లు- అపరాధరుసుంతో 16వ తేదీవరకు,రూ.200/- లు అపరాదరుసుముతో 22తేదీవరకు, రూ.500/- లు అపరాదరుసుముతో నవంబరు 30తేదీవరకు చెల్లించవచ్చునని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి., మరియు బి.సి. వర్గాలకు చెందిన రెగ్యులర్ విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం పట్టణంలో రూ.24 వేలరూపాయలు, గ్రామీణంలో రూ.20వేలులోపు ఆదాయం గల వారికి ఫీజు మినహాయింపు ఉంటుందని తెలిపారు. వ్యవసాయాధారంగల విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామీణ ప్రాంతంలో 2.5 ఎకరాల పొలం/ 5 ఎకరాల మెట్టువారికి కూడా ఫీజు మినహాయింపు ఉంటుందని ఆయన తెలిపారు.

జగనన్నకు చెబుదాం ద్వారా సమస్యకు తక్షణ పరిష్కారం

విశాలాంధ్ర-పార్వతీపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పార్వతీపురం పట్టణంలోని బందమగ్రి వీధికి చెందిన ఓలేటిగౌరి కొమరాడ మండలం దేవునిగుంప గ్రామంలో గల 1.74 ఎకరాల భూమి 1బి ఆధార్ లింక్ చేయమని కోరుతూ మూడు నెలలుగా సచివాలయం, మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని, ఆధార్ లింక్ కాకపోవుట వలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పొందలేక పోతున్నానని జిల్లా కలెక్టర్ కు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సోమవారం తెలియ జేయగా జిల్లా కలెక్టర్ వెంటనే రెవిన్యూ అధికారులతో మాట్లాడి ఆధార్ లింక్ చేయించారు. దీంతో అనేక రోజులుగా పరిష్కారం కాని సమస్య కు నిమిషంలో పరిష్కారం లభించడంతో ఓలేటి గౌరి సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కు, జగనన్న కు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎగ్జిబిషన్లో ఉచిత ప్రవేశం, మౌలిక సదుపాయాలు కల్పించాలి

పట్టణ పౌర సంక్షేమ సంఘం, సామాజిక హక్కుల పోరాట వేదిక నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక బైపాస్ రోడ్డు లో ఏర్పాటు చేసినసూర్య ఆదిత్య ఫారిన్ సిటి ఎగ్జిబిషన్ లో ఉచిత ప్రవేశం ,మౌలిక సదుపాయాలు కల్పించాలని ,ఎటువంటి ప్రమాదం జరిగిన ముందస్థు రక్షణ చర్యలు చేపట్టాలని పార్వతీపురం పట్టణ పౌర సంక్షేమ సంఘం, సామాజిక హక్కుల పోరాట వేదిక నాయకులు పాకల సన్యాసిరావు, పాలక రంజిత్ కుమార్ లు కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశ రుసుము వసూలు చేస్తున్నారని తెలిపారు. ఎగ్జిబిషన్ లోపట కూడా ఎక్కువ మొత్తం లో రేట్లు పెట్టి దోపిడీ చేస్తున్నారని అన్నారు. పూర్తి స్థాయిలో అనుమతులు కూడా లేవని ,ఈ ఎగ్జిబిషన్ నిర్వహణపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు.

8న జరిగే స్పందనకు పూర్తి నివేదికతో రావాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గతంలో వచ్చిన వినతులు ఏ మేరకు పరిష్కారం చూపించారో తెలుసు కున్నారు. నవంబర్ 8న జరిగే స్పందనకు పూర్తి నివేది కలతో హాజరు కావాలని, దీర్ఘకాలికంగా మండల పరిధిలో పరిష్కారం కాని సమస్యలు మన దగ్గర వున్న పక్కా సమాచారంతో హాజరు కావాలని సూచించడం జరిగింది.

రైలు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి బొత్స, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో గాయపడిన వారిని సోమవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల పరామర్శించారు ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే తనతో పాటు అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన అక్కడకు చేరుకుందన్నారువెనువెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించే ప్రక్రియను వేగవంతం చేశామనిసీఎం జగన్ ఆదేశాలతో సహాయక చర్యలను ఎటువంటి ఆటంకం లేకుండా చేశామన్నారు. తమ యంత్రాంగం అప్రమత్తతో సకాలంలో క్షతగాత్రులకు చికిత్స అందజేయడం జరుగుతుందనిప్రస్తుతం క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామన్నారుతామూ, అధికారులు ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ, అవసరమైన సహాయ సహకారాన్ని ఇస్తున్నామన్నారు. జిల్లాలో ఇటువంటి ప్రమాదకరమైన సంఘటన జరగడం బాధాకరం అన్నారు.

రైల్వే ప్రమాదం జరగడం బాధాకరం

టీడీపీ పోలిట్బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు

జిల్లాలో ఇటువంటి రైల్వే ప్రమాదం జరగడం అత్యంత బాధాకరమని తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం రైల్వే ప్రమాద బాధితులను ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత ఘోరమైన రైల్వే ప్రమాదం జిల్లాలో జరగడం అత్యంత బాధాకరం అన్నారు ఇప్పటికే చనిపోయిన కుటుంబాలకు కేంద్ర ప్రభు త్వం ఎక్స్గ్రేషియా ప్రకటిం చింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం సిగ్నలింగ్ వ్యవస్థపై సమూల మార్పులు తీసుకొని రావాలన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలలో ఇంతకన్నా అత్యంత వేగంగా ట్రైన్లో నడుపుతున్నప్పటికీ ఎక్కడ ప్రమాదాలు జరగలేదన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరిగితే రానున్న కాలంలో రైల్వే ప్రయాణాలకు ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

క్షతగాత్రులను పరామర్శించిన గురాన అయ్యలు

కంటకాపల్లి వద్ద జరిగిన రైలు ప్రమాదంలో గాయపడి విజయనగరం జిల్లా కేంద్రాసుపత్రిలో చికిత్స పొందుతున్న రైలు ప్రమాద బాధితులను జనసేన నేత గురాన అయ్యలు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ దుర్ఘటనలో 15 మంది వరకూ మృతి చెందారని తెలుస్తోందని, గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ, రైల్వేశాఖ అధికారులను కోరుతున్నానన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం అందించాలన్నారు. క్షతగాత్రులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జనసేన తరుపున పోరాటం చేస్తామన్నారు. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

సాంకేతిక లోపమా, మానవ తప్పిదమా... ?

విశాలాంధ్ర-కొత్తవలస: జిల్లాలో కొత్తవలస దగ్గరలో గల భీమాలి, అలమండ గ్రామాల మధ్య ఆదివారం రాత్రిపూట జరిగిన ఘోర రైలు ప్రమాదానికి కారణాలు పూర్తిగా తెలియరావడంలేదు. సాంకేతిక లోపమా, మానవ తప్పిదమా అన్న కోనాల్లో దర్యాప్తు జరుగుతోందని వాల్తేరు డివిజను అదికారి ప్రసాద్ తెలిపారు. జరిగిన సంఘటనలో 14 మంది మృత్యువాత పడినట్లు, 100మందికి పైగా క్షతగాత్రులుగా ఉన్నారని తెలిపారు. సోమవారం సాయంత్రం వరుకు రైల్వే లైను పునరుద్ధరణ పనులను దగ్గరుండి ఆయన పర్యవేక్షించారు. మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయాన్ని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తుకు ఆదేశించామని చెప్పారు. ఆదివారం సాయంత్రానికి రెండు లైన్లను పునరుద్ధరణ చేస్తున్నట్లు తెలిపారు. మధ్యలైను పూర్తిగా డామేజ్ అయినందున కాస్తా ఆలస్యం జరుగుతోందన్నారు. రైలు ప్రమాదానికి సంబంధించి ఆదివారం ఉదయం డిప్యూటీ సిఎం బూడి?ముత్యాలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు తదితరుల సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యల పట్ల పర్యవేక్షణ జరిపారు. నుజ్జు అయిన 7 బోగీలను తొలగించి ట్రాక్ను సిద్ధంచేస్తున్నారు. కార్యక్రమంలో ఎన్డిఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ఆర్పీఎఫ్ ,వైద్య ఆరోగ్య శాఖ, సచివాలయ వ్యవస్థ తదితరులు పాల్గొని సహాయక చర్యలు అందిస్తున్నారు.

పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఉప సభాపతి కోలగట్ల

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారిని ఏపీ శాసనసభ ఉపసభాపతి, స్థానిక శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సోమవారం ఉదయం మూడు లాంతర్ల వద్దనున్న చదురు గుడికి చేరుకున్న ఆయనకు.. అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం కోలగట్ల దంపతులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. అనంతరం ఉప సభాపతి కోలగట్ల మీడియాతో మాట్లాడారు. పండగకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెప్పారు. మంగళవారం రోజున దర్శనానికి వస్తే రద్దీ దృష్ట్యా సామాన్య భక్తులకు ఇబ్బందులు కలుగుతాయని, ఆ ఉద్దేశంతో తొలేళ్ల రోజునే అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. పండగ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఆ తల్లి దీవెనలు ప్రజలందరి పైనా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. .

నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దుతాం

రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం: నగర సుందరీకరణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రం నగరంలోని మయూరి జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కాఫీ కప్ విత్ వాటర్ ఆకృతిని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సుందరంగా తీర్చిదిద్దిన ఆచంట గార్డెన్ ను ప్రారంభించారు. ఆచంట గార్డెన్లో ఏర్పాటుచేసిన వ్యాయామశాలను, బుద్ధుని విగ్రహాన్ని, విజయనగరం విద్యుత్ నామఫలకాలను ఆవిష్కరించారు. విద్యుత్ దీపాలను ప్రారంభించారు. దీంతో అంబేద్కర్ జంక్షన్ నుంచి మయూరి జంక్షన్ వరకు విద్యుత్ దీపాలతో కాంతిలీనమైంది. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థగా రూపాంతరం చెందిన తర్వాత అవసరమైన అన్ని హంగులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రధాన జంక్షన్ లను అభివృద్ధి చేశామని చెప్పారు. ఈరోజు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆకృతులను ప్రారంభించడంతో నగరం అంతా విద్యుత్ కాంతులతోనూ వివిధ రకాల ఆకృతులతో ఆకర్షణీయంగా దర్శనమిస్తోందన్నారు. అచంట గార్డెన్ తమ చిన్నప్పటి నుంచి నిరాదరణకు గురైందని ప్రస్తుతం మంచి రూపురేఖలతో అందంగా తీర్చిదిద్దబడిందని ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, శాసనమండలి సభ్యులు సురేష్ బాబు, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయ యాదవ్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి ఘటాలు సమర్పించిన డిసిఎంఎస్ చైర్ పర్సన్ డా.అవనాపు

విశాలాంధ్ర-విజయనగరం : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం..కొరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి..చల్లని తల్లి.. శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారికి డిసిఎంఎస్ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన విక్రమ్ బంధుమిత్రులతో కలసి కుటుంబ సమేతంగా ఘటాలతో చల్లదనం సమర్పించారు. అవనాపు వీధి నుంచి డప్పువాయిద్యాలు,శక్తి వేషాలు, పులి వేషాలతో ఘటాలను ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని చల్లని తల్లికి చల్లదనాన్ని సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం వేధపండితులు అవనాపు విక్రమ్, భావన దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు వేధాశీర్వాదం అందించారు. అలాగే శ్రీ పైడితల్లి అమ్మవారి ప్రసాదాన్ని ఆలయ అధికారులు విక్రమ్ దంపతులకు అందించారు. ఈ సందర్భంగా శ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అవనాపు భావన విక్రమ్ దంపతులు ఆకాంక్షించారు. అమ్మవారికి ఘటాలతో చల్లదనం సమర్పించే కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాళ్ల గౌరీ శంకర్ గారు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అవనాపు యువసేన సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కిశోర బాలలలో రక్త హీనతపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-బెలగాం : కిశోర బాలలలో రక్తహీనతపై దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అన్నారు. ప్రోగ్రాం అధికారులతో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో పలు ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ ప్రోగ్రాం అధికారులు వారి పరిధిలో ఉండే ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన అన్ని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో జరిగేలా చర్యలు చేపట్టి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆర్సిహెచ్ లో మాతా, శిశు ఆరోగ్య కార్యక్రమాల నమోదు, గర్భిణీలకు మొదటి త్రైమాసికంలో త్వరితగతిన నమోదు (రిజిస్ట్రేషన్) జరిగేలా, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి పర్యవేక్షణ, వారికి పూర్తి స్థాయిలో ఆరోగ్య తనిఖీలు జరగాలని, మొదటి కాన్పు, ఆడ శిశువు జన్మించిన రెండవ కాన్పుకు ప్రభుత్వం అందజేస్తున్న ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన (పిఎంఎంవివై) పథకం అర్హులందరికీ చేరేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీలకు టిటి టీకా రెండు డోసులు, ఐదేళ్ళ లోపు పిల్లలందరికీ షెడ్యూల్ ప్రకారం టీకా పూర్తి చేసి ఆర్సిహెచ్, యూవిన్ లో నమోదు జరిగేలా చూడాలని పేర్కొన్నారు. స్కూల్ హెల్త్ కార్యక్రమంలో బాగంగా ప్రోగ్రాం అధికారులు వారి పరిధిలో ఉండే అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య తనిఖీ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. 10 సం. నుండి 19 సం. కిశోర బాలికల్లో రక్తహీనత నివారణపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

అందుకు సంబంధించి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో సమన్వయం జరిపి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. జెఎఎస్ లో గుర్తించిన ఆరోగ్యశ్రీ రిఫరల్స్, కొత్తగా గుర్తించిన దీర్ఘకాలిక రోగులపై దృష్టి సారించాలన్నారు. దీర్ఘ కాలికంగా దగ్గు ఉన్నవారికి కఫ%శీ% (క్షయ నిర్ధారణ పరీక్షలు) పరీక్షలు పక్కగా జరిగేలా చూడాలని చెప్పారు. ఆరోగ్య కార్యక్రమాల నివేదికలు పురోగతి చెందేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల ప్రజల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బిఎస్ కె. అధికారి డాక్టర్ డి. భాస్కరరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, డిఎల్ఎటిఒ డాక్టర్ శ్యామ్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శివకుమార్, నోడల్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ మోహన్, డిపిహెచ్ఎన్ఒ ఉషారాణి, సిబ్బంది విజయలక్ష్మి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 3 న వంగర గ్రీవియన్సు కు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి రాక

ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ వెల్లడి

విశాలాంధ్ర-వంగర : నవంబర్ 3వ తేదీన వంగర లో నిర్వహించే గ్రీవియన్సుకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ తెలిపారు. సోమవారం వంగర మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు .ప్రత్యేక గ్రీవియన్స్ అర్హతున్న ఉన్న వారు తమకు అర్హత ఉన్నటువంటి సంక్షేమ పథకాలు కు దరఖాస్తుచేసుకోవచ్చని స్పష్టంచేశారు. గ్రామాల్లో అర్హులైన టు వంటి వారికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించేటట్లు చర్యలు చేపట్టాలని ఆయన పంచాయతీ సెక్రటరీ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్హత ఉండి పథకాలు మంజూరు కానటువం టి వారికి అర్హత కలిగిన పథకాలు అందించటానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వారికి అవసరమైన సూచన లు చేశారు. నవంబర్ 3 న జిల్లా కలెక్టర్ వంగర లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కు హాజరు అవుతారని, ఈ గ్రీవెన్స్ కుతప్పనిసరిగా అందరూ అధికారులు పూర్తి సమాచారం తో హాజరై ఆమె పర్యటనను విజయవంతం చేయాలనీ సురేష్ ముఖర్జీ కోరారు. గ్రామ, మండల స్థాయి అధికారులు తమ విధుల్లో సమయపాలన పాటించి, విధులను సక్రమంగా నిర్వర్తించాలని అయన అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు వి ఎఫ్ ఎం ఎస్ సైట్ లో చాలావరకు అప్లోడ్ చేయకపోవడం పై అయన మండిపడ్డారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించలేదని పలు పత్రికల్లో రావడంపై ఆయన మండిపడ్డారు, సమయపాలన పాటించనివారిపై తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఎంపీపీ. యూ సురేష్ ముఖర్జీ అదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా గ్రామాల్లో సమస్యలు లేకుండా చుడాలని కోరారు. గ్రామాల్లో మురుగుకాల్వల్లో పూడికలు తొలగించి ప్రజలకు ఇబ్బందులుకలగ కుండా చూడాలని ఆయన పంచాయతీ సెక్రటరీలకు అదేశాలుజారీచేశారు. కాల్వలు పూడుకలు తొలగించన ఎడల గ్రామాల్లో ప్రజలు దోమలు తదితర వాటి వల్లఇబ్బందులుకలగటమే కాకుండా అనేక వ్యాధులు సంభవించే ప్రమాదముందని ఆయన స్పష్టం చేశారు. మెట్ట మగ్గూరు గ్రామంలో కాల్వల మురుగు నీరు రోడ్లు మీదగాను, ఇళ్లకు వెళ్లేందుకు కూడా మురుగు ను దాటుకొని వెల్లాల్సి వస్తోందని,దీంతో ప్రజలు మురుగు కాల్వల తో అనేక ఇబ్బందులుపడు తున్నారన్న విలేఖర్ల ప్రశ్నకు ఆయన స్పందించి వెంటనే మురుగు తొలగించటానికి చర్యలు చేపట్టాలని ఎంపీపీ సురేష్ ముఖర్జీ పంచాయతీ సెక్రటరీ మీనా కు అదేశాలు జారీ చేశారు. ఇలాంటి సమస్యలు ఏ గ్రామంలో ఉన్ననూ ఇ లాంటి సమస్యలు లేకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో చెత్త బండి (పి ఎఫ్ ఎం ఎస్.) కార్మికులకు పెండింగ్ బిల్లులు(జీతాలు) వెంటనే పెట్టాలని ఎంపీపీ సురేష్ ముఖర్జీ పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు. వారికి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జీతాలు పెట్టిసహకరించాలని కోరారు. పెండింగ్ బిల్లులు పెడితే తప్ప తదుపరి నిధులు రావని,ఈ విషయంలో ఎవ్వరూ అశ్రద్ధచేయవద్దని పేదే,పదే సూచించారు. కొన్ని పంచాయతీల్లో ఈ పెండింగ్ బిల్లులు పెట్టినట్లు సెక్రటరీ లు స్పష్టం చేశారు. తతిమా పంచాయతీల్లో బిల్లు లు పెట్టిసహక రించాలని ఆయన ఒక దశలో మండిపడ్డారు. మండలంలో కొప్పర పంచాయతీ లో ముగ్గురు చెట్టబండి కార్మికులకు గత 18 నెలలుగా జీతాలు అందటం లేదని చెట్టబండి కార్మికుడు వడ్డి సంగయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నినెలలుగా తమకు రావాల్సిన పారితోషకాన్ని అందించకపోతే తాము బతికేదె లానని సంగయ్య, మరో కార్మికుడు లోపింటి పెదవెంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమకు జీతాలు వచ్చేటట్లు చుడాలని వారు కోరారు. మండలం మొత్త మ్మీద ఇదే పరిస్థితి ఉండటం వారు ఆందోళన చెందుతున్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి : డీఐఓ జగన్మోహనరావు

విశాలాంధ్ర - బెలగాం : ఆరోగ్య కార్యక్రమాలు పక్కా ప్రణాళికతో నిర్వర్తించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పలు ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన వారికి తనిఖీలు జరుగుతున్న తీరును పరిశీలించారు. వార్డులో అందజేస్తున్న చికిత్సను తనిఖీ చేసి, రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితిని పరిశీలించి, ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్ కొరకు అక్కడ అడ్మిట్ చేయబడిన గర్భిణీతో మాట్లాడి ఆరోగ్య వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం అక్కడ నిర్వహించిన సమావేశంలో డాక్టర్ జగన్మోహనరావు పాల్గొని పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. మాతా, శిశు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గర్భిణీలు, శిశువుల ఆరోగ్య విషయమై ఏ చిన్న సమస్య వచ్చినా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆయా సచివాలయాల పరిధిలో రక్తహీనత, బరువు తక్కువగా ఉన్న శిశువులు, గర్భిణీలను గుర్తించి, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో సత్వరమే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీలకు మొదటి కాన్పుకు, ఆడ శిశువు జన్మించిన రెండవ కాన్పుకు ప్రభుత్వం అందజేస్తున్న ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన (పిఎంఎంవివై) పథకం అర్హులందరికీ చేరేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరినీ యువిన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసి, టీకా వివరాలు నమోదును త్వరగా పూర్తి చేయాలని తద్వారా అవసరమైన వారికి టీకా సర్టిఫికేట్స్ ఇచ్చే వీలుంటుందని, టీకా పొందని వారిని గుర్తించవచ్చని అన్నారు. వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని, అదేవిధంగా రక్తహీనతగా గుర్తించిన కిశోర బాలికలకు హీమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించిన మోతాదులో ప్రతీ రోజూ ఐరన్ మాత్రలు వేయించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష లో వివిధ ఆరోగ్య సమస్యలతో కొత్తగా గుర్తించిన దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలు, టిబి, లెప్రసీ, రక్తహీనత, దృష్టి సమస్యలు, ఉన్నత ఆసుపత్రికి రిఫర్ చేసిన వారిని, ఆరోగ్యశ్రీ అర్హులను పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా పిహెచ్సిలో వెల్నెస్ కేంద్రాల్లో అత్యవర చికిత్సకు అవసరమయ్యే మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆరోగ్య కార్యక్రమాల నివేదికలు పురోగతి చెందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కె. శిరీష, ఉషారాణి, సూపర్ వైజర్లు కె. సత్యవతి, జయగౌడ్, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ అద్దె బస్సు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ అద్దె బస్సు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటీయు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్ కి వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. అనంతరం మద్దిల రమణ మాట్లాడుతూ శృంగవరపుకోట ఆర్.టి.సి. డిపోలో పైన తెలిపిన కార్మికులు ఏళ్ల తరబడి పనిచేస్తున్నారని, వీరికి ఎక్కడా లేని విధంగా ఆర్.టి.సి. కార్మికులను 3 నుండి 50 వరకు ముక్క ముక్కలుగా విడగొట్టి వందలమంది కాంట్రాక్టు ప్రజారవాణా సంస్థ అప్పగించిందన్నారు. కనీస వేతనాల జీ.ఒలను సవరించకుండా పాత వాటినే అమలుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి కనీస వేతనం రూ.26000/-లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కానీ పాత జీతముపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెరిగిన డి.ఎ తప్ప వేతనం పెరగలేదు. పెరిగిన డి.ఎ. కూడా మన కాంట్రాక్టులు చెల్లించటం లేదు. అన్ స్కిల్ వర్క్స్ లకి రూ. 11022/-లు, సిల్క్ వర్క్స్ కి రూ. 13019/-లు, సెమీస్కిల్ వరకు రూ. 15974/-లు డి.ఇ.ఓ (డేటా ఎంటర్ ఆపరేటర్లు) లకు రూ.12021/-లు చొప్పున వేతనాలు చెల్లించాలని కోరారు. కానీ కాంట్రాక్టులు ఒక్కొక్క కార్మికడు నుంచి రూ.1500/-లు నుండి రూ.5500/-లు వరకు దిగమింగుతున్నారు. ఇదికాకుండా కొందరికి బ్యాంకు అకౌంట్లలో జీతాలు వేయడం లేదు. అవి కార్మికుల జీతం వారి అకౌంట్లలో వేయాలి. అవి కూడా చాలిచాలని జీతాలు కూడా ప్రతి నెల 10వ తేదీలోపు ఇవ్వాలని. కొంతమంది కార్మికులకు 3 నుంచి 4 నెలల వరకు జీతాలు చెల్లించడం లేదు. మార్కెట్లలో నిత్యావసర సరుకుల ధరలు, ఇంటి అద్దెలు, విద్యా, వైద్యం, కరెంటు బిల్లుల ఖర్చు భారీగా పెరుగుతున్నాయి. అలాగే వారికి చట్టాలు అమలుకావు సెలవులు ఇవ్వరు. వీక్లీ ఆఫ్ లు కూడా లేవు. ఇఎస్ ఐ మరియు పి.ఎఫ్ సక్రమంగా అమలుకావు. ఇవి అన్ని అడిగితే కార్మికులను ఉద్యోగం నుండి తొలగిస్తున్నారు. అలాగే డిపోలో మహిళా లైంగిక వేధింపుల కమిటి ఏర్పాటు చేయాలి. సర్కులర్ ప్రకారం వేతనాలు అమలు చేయాలని. ఈ నిబంధనలో పాటించని కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశామన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా క్యాండిల్ ర్యాలీను నిర్వహించిన జిల్లా పోలీసులు

విశాలాంధ్ర - పార్వతీపురం : పోలీస్ అమరవీరుల స్మారకోత్సవాలలో భాగంగా జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు పార్వతీపురం పట్టణం పాత బస్ స్టాండ్ నుండినాలుగు రోడ్లజంక్షన్ వరకు సోమవారం నాడు పట్టణసిఐ కృష్ణారావు అద్వర్యంలో క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసు అధికారులు,సిబ్బంది, , ప్రజలు పాల్గొని, పోలీసు అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐతోపాటు ఆర్ఐ కుమార్, శ్రీనివాసరావు, పట్టణఎస్ఐ దినకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

కలెక్టర్‌కు ఆదివాసీ సంఘాలు వినతి

విశాలాంధ్ర - బెలగాం : కురుపాం, గుమ్మలక్ష్మిపురం, జియ్యమ్మవలస మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ లో ఆరిక చంద్రశేఖర్ (ఎజిఎఎస్), దుక్క సీతారాం (జిఎస్ఎస్) లు కలెక్టర్ నిశాంత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గంలో అధికంగా వర్షాధారం భూములే ఉన్నాయని అయితే ఈ ఏడాది సకాలంలో వర్షాలు లేనందున వేసిన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా ఎండిపోయాయని, వీటిపై అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోయారని ఎండిపోయిన పంటలను పరిశీలించి వారికి నష్టపరిహారం ఇప్పించి ఈ మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఆదివాసీ గిరిజనాభ్యుదయ సంఘం, గిరిజన సమాఖ్య సంఘం తరుపున కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు.

అద్దెలు చెల్లించని షాపులకు తాళాలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : సకాలంలో అద్దెలు చెల్లించకపోతే షాపులకు తాళాలు వేసి కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, మున్సిపల్ రెవిన్యూ అధికారి దిబ్బా.రుబేన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దెలు చెల్లించని యజమానుల షాపులకు తాళాలు వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ శాఖ నిబంధనల ప్రకారం షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపులకు సకాలంలో అద్దెలు చెల్లించని సంబంధింత యజమానులకు ఇప్పటి వరకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అప్పటికీ వారు స్పందించకపోవడంతో షాపులకు తాళాలు వేసామన్నారు. మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ఆదేశాల మేరకు షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న 50 షాపులకు సంబంధించి అద్దె చెల్లించాలని, కోరడం జరిగిందన్నారు. అద్దె ఒప్పందం ప్రకారం ఆయా షాపుల యజమానులు మున్సిపల్ శాఖ నిబంధనలకు లోబడి ఉండే విధంగా ఒప్పంద పత్రాలను వ్రాసుకోవడం జరిగిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపిద్దాం

రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అందరూ సమష్టి పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపిద్దామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి కళ్లకు గంతలు కట్టుకొని రాష్ట్ర ప్రభుత్వానికి లికళ్ళు తెరిపిద్దాంలి అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆదేశానుసారం ఈ సైకో ప్రభుత్వానికి బుద్ధి రావాలని, నిజం గెలవాలి.. రాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపిద్దామనే నినాదంతో శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం యువనేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద కళ్ళకు గంతలు కట్టుకుని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు గారు (ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), ఆదారి ఉమామహేశ్వరరావు (గోపాలపల్లి సర్పంచ్), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), కోరుకొండ శ్రీనివాస్ రావు(వాసి మాజీ సర్పంచ్), మండా త్రినాథ్ (మామిడిపల్లి పార్టీ ప్రెసిడెంట్) పాల్గొన్నారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర (తెర్లాం), బాడంగి : రేజేరు రైతు భరోసా కేంద్రం లో వైస్ ఎంపీపీ బొమ్మినాయని రమేష్ చేతుల మీదుగా వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ రైతులుకి 50%రాయితీ మీద పచ్చిరొట్ట విత్తనాలు (కట్టె జనము)పంపిణీ చేశారు. అపరాలు కి ప్రత్యామ్నాయం గా కట్టె జనము సాగు రేజేరు లో సాగు అవుతుంది అని తెలిపారు. వ్యవసాయ సలహామండలి చైర్మన్ బి.అప్పలనాయుడు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు క్లీనింగ్ పరికరాల పంపిణీ

విశాలాంధ్ర - తెర్లాం : సోమవారం మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వివిధ రకాల క్లీనింగ్ పరికరాలు, క్లీనింగ్ కెమికిల్స్, బకెట్స్, మగ్గులు, డస్ట్ బిన్స్ మొదలగు వాటిని పంపిణీ చేయడం జరిగింది. అంతే గాక ఈ సందర్భంగా అయాలతో స్కూల్స్ పారిశుధ్యం, మరుదొడ్ల నిర్వహణ సంబంధమైన అన్ని విషయాలు గూర్చి అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మరుగుదొడ్ల పరిశుభ్రత , ఆరోగ్యకరమైన పరిసరాలు యొక్క ప్రాధాన్యతను గూర్చి ఆయాలకు వివరించడం జరిగింది. పాఠశాలల పారిశుధ్యం,మరుగుదొడ్ల నిర్వహణలో ఆయాలు భాద్యతగా వ్యవహరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎమ్ ఈ ఓ1 జే.తిర్నాధరావు, ఎమ్ ఈ ఒ బి2 ఆర్ .పాపా రావు, హెచ్ ఎమ్ రమేష్ వివిధ స్కూల్స్ ఆయాలు పాల్గొన్నారు.

గిరిజన నిరుద్యోగులకు శిక్షణలు ఇవ్వండి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం ఐటిడిఎ పిఓకు సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో గిరిజన నిరుద్యోగ యువతి యువకులకు గిరిజన ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగులకు వివిధ ఉద్యోగాలలో చేరుటకు సివిల్స్, గ్రూప్స్ అనేక శిక్షణలు ఇవ్వాలని, కొమరాడ మండల గిరిజన గ్రామాలకు లింకుల రహదారులు వేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్ల సురేష్, నాయకులు బంగారురాజు తదితరులు వినతిపత్రం అందజేశారు.

విజయనగరం శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఉత్తరాంధ్ర ఇలవేల్పు, విజయనగరం శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం సందర్భముగా సోమవారం సాయంత్రం అమ్మవారిని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులు దర్శించుకున్నారు. దర్శనానంతరం, ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ దంపతులకు వేద ఆశీర్వచనములు అందజేసారు.

ఉచిత ప్రవేశం, మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం బైపాస్ రోడ్డు లో ఏర్పాటు చేసిన సూర్య ఆదిత్య ఫారిన్ సిటి ఎగ్జిబిషన్ లో ఉచిత ప్రవేశం, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎటువంటి ప్రమాదం జరిగిన ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని పార్వతీపురం పట్టణ పౌర సంక్షేమ సంఘం, సామాజిక హక్కుల పోరాట వేదిక నాయకులు పాకల సన్యాసిరావు, పాలక రంజిత్ కుమార్ లు కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశ రుసుము వసూలు చేస్తున్నారని తెలిపారు. ఎగ్జిబిషన్ లోపల కూడా ఎక్కువ మొత్తంలో రేట్లు పెట్టి దోపిడీ చేస్తున్నారని అన్నారు. పూర్తిస్థాయిలో అనుమతులు కూడా లేవని, ఈ ఎగ్జిబిషన్ నిర్వహణపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. అదికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ప్రభుత్వ హాస్పిటల్లో రైలు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే లలితకుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : కొత్తవలస మండలం, కంటకాపల్లి - అలమండ దగ్గర జరిగిన ఘోర రైలు ప్రమాదం గురించి విజయనగరం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రిలో క్షతగాత్రులను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ తనకి రైలు ప్రమాద విషయం తెలియగానే పార్టీ నాయకులు, కార్యకర్తలని పిలిచి హుటాహుటిన సంఘటన స్థలానికి బయలుదేరి సహాయక చర్యలు చెప్పటడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా క్షతగాత్రులను రైలు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపించి వెంటనే మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఇలాంటి ఘోర రైలు ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులను మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర, జిల్లా నేతలు పరామర్శించారు.

బిల్లులు మంజూరు కావు - పనులు ముందుకు సాగవు



విశాలాంధ్ర - వేపాడ : మండలంలో ప్రధాన రహదారైన సోంపురం - ఆనందపురం రోడ్డు విస్తరణ పనులు కొన్నాళ్లుగా నిలిచి పోయాయి. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో సంబంధిత కాంట్రాక్టర్ చేసేది లేక చేతులెత్తేసినట్లు తెలుస్తోంది. ఈ రోడ్డు విస్తరణ పనులు, విద్యుత్ పనులు, కల్వర్టులు, డ్రైనేజీలు, బోరుబావుల ఏర్పాటు వంటి అన్ని పనులుకోసం ప్రభుత్వం రూ.39కోట్లు మంజూరు చేయగా పనులు ప్రగతిలో ఉన్నాయి. కాస్త ఆలస్యమైనా పనులు జరుగుతుండడంతో అందరూ సంతోషించారు. కానీ కొన్నాళ్లుగా సంబంధిత కాంట్రాక్టర్ అర్ధాంతరంగా అన్ని పనులు నిలిపి వేయడంతో మండల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ రోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజూరయ్యాయని తెలుసుకున్న ప్రజలు ఎంతగానో సంతోషించారు. మండల ప్రజలందరికి ఎంతగానో ఉపయోగపడే ఈ రోడ్డును సకాలంలో పూర్తి చేయాలని అందరూ కోరుతున్నా ప్రయోజనం లేకుండా పోతోందని సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు, కాంట్రాక్టర్ ఎక్కడా కనిపించకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. కాగా దాదాపుగా 15 కిలో మీటర్లు మేర విస్తరణ పనులు పూర్తి కాగా కేవలం కిలోమీటరున్నర పొడవున పనులు జరగాల్సి ఉందని చేసిన పనులకు ప్రభుత్వం ఇంకా బిల్లులు చెల్లించక పోవడం వల్లే కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారని తెలుస్తోంది. ఈ విషయమై రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు కేవి రామన్ ను వివరణ కోరగా బిల్లులు మంజూరు కాకపోవడం వల్లే కాంట్రాక్టర్ పనులు నిలిపివేసారన్నారు. త్వరలో ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని ఆ వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యుత్ స్తంభాల ఏర్పాటు అక్కడక్కడ కుంగిన తారు రోడ్డును సరిచేయడం జరుగుందన్నారు. కాగా ఈ రోడ్డులో మూడు నాలుగు చోట్ల రాతి పిక్కలు తేలిపోయి ప్రయాణానికి ఇబ్బందిగా మారడం వల్ల సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫీల్డ్అసిస్టెంట్ పై పునర్విచారణ

సాఫీగా విచారణ జరిపిన ఉపాధి హామీ ఏపీడీ

విశాలాంధ్ర - వేపాడ : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాల మేరకు మండలంలోని పాటూరు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారపూడి నాగేశ్వరరావుపై వేతనదారులు గతంలో చేసిన ఫిర్యాదు మేరకు సోమవారం పునర్విచారణ జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్పై గతంలో ఒకసారి విచారణ జరిపి తాత్కాలికంగా విధుల నుంచి తప్పించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆయనను శాస్వితంగా విధుల నుంచి తొలగిస్తూ ఆదేశాలు కూడా జారీచేసారు. ఈ ఆదేశాలుపై ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోగా ఆమె పునర్విచారణకు ఆదేశాలు జారీ చేసారు. ఈ మేరకు పాటూరు పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ ఏపీడీ ఎస్ శారదాదేవి పునర్విచారణ నిర్వహించారు. విచారణలో పాల్గొన్న కొంత మంది ఫిర్యాదుదారులు ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వరావు మహిళల పట్ల అసభ్యకరంగా దుర్భాషలాడడం పనికల్పించడంలో వివక్ష చూపడం, తాము చూపిన పనులను చేపట్టక పోవడం వంటి పక్షపాత చర్యలకు పాల్పడేవాడని పునర్విచారణలో పే ర్కున్నారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ కు అనుకూల వర్గీయులు అధికసంఖ్యలో పాల్గొని అందరితో మంచిగానే మెలిగాడని, అందరికి పని కల్పించేవాడని తమ వాన్మూలంలో పేర్కున్నారు. ఏపీడీ శారదాదేవి ఇరు వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరించి వాటిని నమోదు చేసి సంతకాలను తీసుకున్నారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు నుంచి కూడా వాన్మూలం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇరు వర్గాల నుంచి తీసుకున్న అభిప్రాయాల నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామన్నారు. తదుపరి చర్యలు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తీసుకుంటారని ఏపీడీ వెల్లడించారు. ఈ విచారణలో ఎంపీటీసీ సభ్యురాలు మంగమ్మ, ఉప సర్పంచ్ కొట్యాడ రమణమూర్తి, వైసీపీ నాయకులు ద్వారపూడి గంగునాయుడు, కర్రి శ్రీనివాసరావు, పల్లి జనాలు, వార్డు మెంబర్లు కర్రి అప్పలస్వామి, ద్వారపూడి సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - తెర్లాం : మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో ఆరోగ్య సురక్ష రిఫరల్ కేసులు, నరేగా సామాజిక తనిఖీలు, సంక్షేమ పథకాల ఈ -కే. వై. సి. మరియు వాటి తగు రసీదులు తదితర అంశముల పై సమీక్షను నిర్వహించిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యం గా వుండాలి అని చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మన మండలం పరిధిలో మీ గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించబడి 208 వరకు ఉన్నత వైద్యం కొరకు పంపడం జరిగిందని, వారి యొక్క వివరములు మంగళవారం సాయంత్రం లోపుగా మండల కార్యాలయంలో సమర్పించాలని, వారికి వున్నత చికిత్స చేయుట కొరకు ఏ.ఎన్.ఎమ్. మరియు ఎం.ఎల్.హెచ్. పి.లు తీసుకున్న చర్యలను తెలియజేయాలని, నరేగా సామాజిక తనిఖీలకు పూర్తి స్థాయిలో అందుబాటులో వుండి వారికి సహకారం అందేలా చూడాలని ఆదేశించారు. మరియు గత నాలుగు ఏళ్లుగా ప్రజలకు చేరవేస్తున్న సంక్షేమ పథకములైన జగనన్న చేదోడు, వైయస్సార్ వాహన మిత్ర, నేతన్న నేస్తం, వైయస్సార్ కాపునేస్తం, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెనల యొక్క ఈ-కే.వై.సి. పూర్తిచేసి వాటి తగు రసీదులు భద్రపరచుకోవాలని సూచించారు.

ఐటీ క్విజ్‌కు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి

అభినందించిన ప్రిన్సిపాల్ ఈశ్వరరావు

విశాలాంధ్ర - వేపాడ : టిసిఎస్ కంపెనీ ప్రతి ఏటా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జాతీయ గ్రామీణ ఐటి ఆన్లైన్ క్విజ్ పోటీలకు వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి నిరుజోగి సాయి జితేందర్ నాయుడు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు.టిసిఎస్ కంపెనీ వారు ఈనెల 4వ తేదీన, అలాగే 7వ తేదీన ఆన్లైన్లో క్విజ్ పోటీలు నిర్వహించగా రాష్ట్రంలో 26 జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొనగా అందులో ఆరుగురు విద్యార్థులు ఎంపికవ్వగా వారిలో వేపాడ శివారు బక్కునాయుడు పేట ఆదర్శ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి నిరుజోగి జితేంద్ర నాయుడు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. అలాగే ఈ క్విజ్ పోటీకి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం ఉండడం అభినందించదగ్గ విషయం అన్నారు. అలాగే నవంబర్ 1న రీజనల్ స్థాయి ఆన్లైన్ క్విజ్ పోటీకి మన రాష్ట్రం నుండి జితేంద్ర నాయుడు పాల్గొంటారని తెలిపారు. జితేంద్ర నాయుడుని పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

అంగన్ వాడీ కార్యకర్తకు షోకాజు నోటీసు జారీ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పార్వతీపురం ఐసిడిఎస్ ప్రోజెక్టు, 13వ వార్డు, బైపాస్ కాలనీ-2, అంగన్ వాడీ కార్యకర్త బి. శ్రీదేవికి షోకాజు నోటీసు జారీ చేసినట్లు ప్రోజెక్టు అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. బి.జే.పి. జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు చేసిన పిర్యాదు మేరకు విచారణ నిర్వహించడమైనదని, విచారణలో పలు లోపాలు గుర్తించడమైనదని, గుర్తించిన లోపాలు రెండవ విడత 12 కోడిగ్రుడ్లు 16.10.2023 తర్వాత ఇవ్వవలసినవి 10.10.2023నే ఇచ్చుట వలన 16.10.2023 తర్వాత అవి పడయిపోవుటకు అవకాశము ఉన్నందున సదరు లబ్దిదారునకు నష్టం చేకుర్చిరని, అక్టోబరు నాలుగవ విడతగా ఇచ్చిన 112 గోధుమ రంగు కోడిగ్రుడ్లు %ఖీజ=% నమోదు చేయకపోవుట వలన భౌతిక నిల్వ 99 కోడిగ్రుడ్లు తక్కువ ఉన్నవని, మరియు 860 గ్రాముల బియ్యం, 585 గ్రాముల కందిపప్పు, 608 గ్రాముల నూనె ఎక్కువ ఉన్నవని, అలాగే 400 గ్రాముల పాలు తక్కువ ఉన్నవని, తేది. 28.10.2023 మధ్యాహనం 3 గంటలకు ప్రీ-స్కూలు పిల్లలు ఒక్కరు కూడా హాజరుగా లేరని, సరుకులు లబ్దిదారులకు ఇచ్చునపుడు మొదట వచ్చిన వాటిని మొదట వాడుటలో విఫలమయిరని గుర్తించి, గుర్తించిన లోపాలపై ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో మూడు దినములులోగా సంజాయిషీ సమర్పించవలసినదిగా ఆదేశించడమైనదని తెలిపారు.

వెంకటబైరిపురంలో 'బాబుతో నేను'

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లామక్కువ మండలం వెంకట బైరపురం గ్రామంలో సోమవారం వ మక్కువ మండలం వెంకటబైరిపురం గ్రామంలో "బాబుతో నేను కార్యక్రమం చేసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వివరించటం జరిగింది. ఈ సైకో జగన్ పాలన అవినీతి ఆరోపణలు కుట్రలతో నిండి ఉందండి నిజం ఎప్పుడైనా బయటికి వస్తది వచ్చే ఎలక్షన్లో జగన్ బుద్ధి చెప్పాలని సాలూరు ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి ప్రజలకు వివరించారు మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు అక్రమాలు ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలి ఈ కార్యక్రమంలో చెప్పారు బాబుతో నేను అనే కార్యక్రమంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు వచ్చే ఎలక్షన్లలో చంద్రబాబుకి మద్దతు ఇమ్మని గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి మక్కువ అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు టిడిపి సీనియర్ నాయకులు మామిడి ప్రసాద్ నాయుడు చింతల గంగు నాయుడు జి.భూషణ్‌రావు డాక్టర్ మల్లేశ్వరరావు టీడీపీ కార్యకర్తలు శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం పాల్గొన్నారు

ఐక్య ఉపాధ్యాయ సంఘం ఎన్నిక



విశాలాంధ్ర - భోగాపురం : ఐక్య ఉపాధ్యాయ సంఘం భోగాపురం మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక భోగాపురంలో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి జె. ఈశ్వరరావు హాజరయ్యారు. ఎన్నిక అధికారి కె.ప్రసాదరావు, పరిశీలకుడు సూర్యారావు సమక్షంలో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా పి.ప్రకాష్ రావు, అధ్యక్షులుగా పి.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఏ.వైకుంఠరావు, కోశాధికారిగా కె. శ్రీనివాసరావు బెహరాను ఎన్నుకున్నారు. మహిళ కన్వీనర్‌గా జి.వి రత్నకుమారిని ఎన్నుకున్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ ఉద్యోగుల కు శాపంగా మారిందని ప్రభుత్వం వెంటనే దీన్ని ఉపసంహరించుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు వైఖరి మారాలని తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను వేధించడం ఆపకపోతే మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వారు ఏకపక్షముగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నారని అన్నారు. అవసరం లేని దగ్గర ఉపాధ్యాయులు నియమించి, అవసరం ఉన్న వద్ద ఉపాధ్యాయులను సర్దుబాటు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పంచాయతీరాజ్ డిఈ పై ఐటీడీఏ పిఓకు ఫిర్యాదు

విశాలాంధ్ర - పాచిపెంట : పంచాయతీరాజ్ డిఈ చిన్నం నాయుడుపై జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సోమవారం కేరంగి పంచాయతీ గిరిజన సర్పంచ్ సోముల లచ్చయ్య ఫిర్యాదు చేశాడు. కేరంగి పంచాయతీ నందేడు వలసలో గ్రామంలో సుమారు రెండు నెలల క్రితం 9.50 లక్షల మ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిమెంట్ రోడ్ నిర్మాణం చేపట్టానని, ఈ రహదారికి సంబంధించి ఎం బుక్ రికార్డింగ్ చేయాలంటూ పలుమార్లు ఇంజనీరింగ్ అధికారులు చుట్టూ తిరిగినప్పటికీ పంచాయతీరాజ్ డిఈ డబ్బులు ముందుగా ఇస్తేనే ఎం బుక్ రికార్డింగ్ చేస్తామని లేదంటే బిల్లులు చెల్లించే ప్రసక్తే లేదని చెప్పారన్నారు. వెంటనే ఇదే విషయాన్ని స్థానిక జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొరజన్ని సింహాచలంతో కలిసి డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర దృష్టికి తీసుకెళ్లానని, మంత్రి చెప్పినప్పటికీ కూడా ఎం బుక్ రికార్డింగ్ విషయంలో తీవ్ర జాప్యం వహిస్తున్నారని, చివరకు చేసేదేమీ లేక సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ లో భాగంగా ఐటీడీఏ పీవో విష్ణు చరణ్ కు ఫిర్యాదు చేసి డిఈ పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు సర్పంచ్ లచ్చయ్య విలేకరులకు తెలిపారు.